# పత్నివ్రతాలు

## కె. మనోరమ

''ఏమ్మా మరదలా! ఇల్లు క్లీనింగా?''

దగరకు వేసున్న తలుపు తీసుకుని వస్తున్నావిడను చూసి తనకు తెలీని ఈ కొత్త చుట్టం ఎవరా అన్నట్టు చూసింది శారద. ఆవిడ వెనకాలే ఇంకెవరో వస్తున్న అడుగులు చప్పుడుకి కుర్చీ ఎక్కి బూజు దులుపుతున్నద ల్లా చటుక్కున కుర్చీ దిగింది.

''మీరు?'' ఇద్దరి వంకా ప్రశ్నార్థకంగా చూసింది శారద.

ఇక్కడే— మీ పక్క పోర్షన్‌లో ఉంటామమ్మా— మీ వారూ.. అర్థోక్తిలో! ఆపేసింది ఆ వచ్చినావిడ.

''పొద్దున్నే నన్నిక్కడ దింపేసి, అర్జంటుగా ఆఫీసు పనిమీద ఊరెళ్ళారండీ, ఇవాళ ఫస్టుకదా, ఖచ్చితంగా పాత ఇల్లు ఇవాళే ఖాళీ చేయాల్సి వచ్చింది. లక్కీగా ఈ ఇల్లు దొరికింది. ఆయన రెండ్రోజుల్లో వచ్చేస్తారు. పిల్లల్నేమో ఎలాగూ శెలవలే కదాని వాళ్ళ తాతగారి ఊరు పంపాను'' ఇవన్నీ చెబుతూనే పక్కనే గోడకానించి పెట్టిన ఫోల్డింగ్ చైయిర్స్ వేసింది వాళ్ళు కూర్చోడానికని.

'అయ్యో పాపం! ఒక్కదానివే అవస్థపడుతున్నావా? మా పనిమనిషి మంగమ్మను పంపిస్తానమ్మా, ఇల్లదీ సర్దుకోడానికి సాయపడుతుంది''

ఆవిడ ఆప్యాయతకు మురిసిపోతూ ''తప్పకుండా పంపండి, ఎంతో సహాయం చేసినవారవుతారు'' అంటూ ''కూర్చోండి'' కుర్చీలు చూపించింది.

''మర్యాదలెందుకమ్మా, ఏదన్నా సహాయం కావాలన్నా మీ అన్నయ్యని అడుగు'' అతన్ని చూపుతూ అంది.

''నమస్కారమండీ...''

''సుబ్బారావు'' అందించాడు.

''నమస్తే సుబ్బారావుగారూ!'' రెండు చేతులు జోడిస్తూ అంది శారద.

''ఆదేంటమ్మ చక్కగా అన్నయ్యా అనో అన్నయ్యగారూ అనో పిలువు'' అంది మిసెస్ సుబ్బారావు.

చిరునవ్వుతో తల ఊపుతూ అతనికేసి చూసిన శారదకు అతని చూపులెటున్నాయో తెలీగానే గబుక్కున బొడ్డున దోపిన చెంగును తీసి పమిట సరిచేసుకుంది.

మిస్టర్ అండ్ మిసెస్ సుబ్బారావు వెళ్ళిన కాసేపటికి మంగమ్మ సాయంతో సామాన్లు సర్దుతూంటే

''వదినా'' మరో ఆడగొంతు.

ఎవరా అని ఆశ్చర్యపోతూంటే మంగమ్మ ఇంట్రడ్యూస్ చేసింది. ''ఈయమ్మ మీ పైనింటో అమ్మ, అదో ఎనకాలే అయ్య కూడా వత్తన్నాడు.

''ఏవమ్మా వదినా! అన్నయ్యగారు నిన్నొంటరిగా ఇల్లు సర్దుకోమని టూరెళ్ళారటగా! శాంతమ్మొదిన చెప్పిందిలే...''

ఆ విషయం అప్పుడే చేరవేసిందా 'శాంతమ్మొదిన' అని పిలువబడే మిసెస్ సుబ్బారావు.

''ఆ... అవునండీ''.. సమాధానంగా అనేసి బియ్యం బస్తా వంటింట్లో పెడదామని లేపబోతుండగా

''అయ్యెయ్యో! అలా చూస్తూ నిలబడతారేం? సాయం పట్టండి'' భర్తకు పురమాయించి ''అదేమిటమ్మా! అన్నయ్యా కొద్దిగా సాయం చేయమనంటే బస్తా పట్టరూ? ఒక్కదానివే అవస్థ పడతావేం?''

అప్పుడప్పుడు అలా.. అలా శారద చేతులకి తన చేతులు తాకిస్తూ పొరపాటువున్నట్టు బస్తాలో బియ్యం డబ్బాలో పోసాడు ఈ మరో అన్నయ్య.

మాటల్లో ఈ జంట పేర్లు కమల, మూర్తిగారని తెలిసింది.

''ఏదన్నా అవసరం వస్తే మొహమాటపడకుండా అడగమ్మా వదినా!''

''అలాగే'' అంది శారద.

ఆలుమగలిద్దరూ మెట్లెక్కారు.

''ఈ టయానికి నీళ్ళు ఇంట్లో రావమ్మా. బయట పంపుంది కదా. ఆడ నుండి తెస్తా'' రెండు బక్కెట్లు తీసుకుని బయల్దేరింది మంగమ్మ.

పొద్దున వస్తున్నప్పుడే కాంపౌండులో లోతుకి పంపుండటం గమనించిన శారద, అక్కడ నీళ్ళు ఎప్పుడూ వస్తూంటాయని తెల్సుకుని ఇదీ బాగానే ఉందనుకుంది.

అంతకుముందు నెలలో ఆడబడుచు శ్రీమంతానికి ఊరెళ్ళినప్పుడు శారద భర్త చూసిన ఇల్లిది. మధ్యలో వచ్చి చూడ్డం పడలేదు. ఎలా ఉంటుందో ఏమో అనుకుంటూ దిగింది. నాలుగిళ్ళున్న బ్లాక్ అది. పైన రెండు, క్రింద రెండు పోర్షన్లు ఒకే కాంపౌండ్‌లో ఉంది.

ఇరుగూ పొరుగూ కూడా మంచివారిలాగే ఉన్నారనుకుంటూ తనూ ఓ రెండు స్టీలు బిందెలు పుచ్చుకు బయల్దేరింది పంపు దగ్గరికి శారద.

''నాలుగడుగులు వేయగానే మంగమ్మ ఎదురు వచ్చింది. పైపోర్షన్ సుబ్బలచ్చమ్మ వాళ్ళాయనా నీళ్ళడత్తన్నారమ్మా. నేనీ సెత్త పారబోసొత్త'' మూల ఊడ్చిపెట్టిన చెత్త కేసి వెళ్ళింది.

· బిందెలు పంపు దగ్గర పెట్టేసొద్దామని అటు వెళ్ళింది.

''ఓయ్ వదినమ్మా! ఎట్టా ఉంది కొత్తిల్లు?''

హబ్బా!! మళ్ళీ అదే పిలుపు— అనుకుంది శారద.

''బావుందండీ'' అంది చిర్నవ్వుతో.

''ఆ అండీలు, గుండీలు కట్టే పెట్టవమ్మా ఇవాళ మా ఇంట్లో చిన్న పూజా కార్యక్రమం పెట్టుకున్నాం, మడి నీళ్ళకోసమనీ''—

అప్పుడు గమనించింది శారద. తడి చీరా, తడి జాకెట్టు ఒంటికి అతుక్కుపోయి— కొలతలు కొట్టొచ్చినట్టు అగుపడుతున్నాయ్ నీళ్ళోడుతున్న జుత్తును జారుముడేసుకుంది.

''మా ఆయన సాయం చేస్తున్నారులే— బిందె నిండేదాకా అక్కడ ఆ అన్నయ్యగారితో బాతాఖానీ'' శారదతో చెప్తూ 'ఏమండోయ్ !'' కేకేసింది.

సత్తిబాబనబడే సుబ్బలక్ష్మి భర్త క్రింద పోర్షన్ సుబ్బారావుతో కబుర్లాడుతున్నాడు.

అటు చూసిన శారదకు ఆ పక్కనే మెట్లమీద కూర్చుని శాంత అదే శాంతమ్మొదిన బియ్యం ఏరుతోంది. మధ్యమధ్యలో వాళ్ళతో మాటలు కలుపుతోంది కూడాను. కాని శారదకు ఆశ్చర్యం కలిగించినదృశ్యం ఆవిడ కూర్చున్న తీరు!

కాలేజీ రోజుల్లో ఎవరైనా అట్టా చీర కొంగును గుండెల మధ్య మాత్రమే వేసుకుంటే— అలా వేసుకున్నవారిని పర్సంటేజ్ అంటూ ఫ్రండ్సంతా కలిసి ఏడిపించడం గుర్తుకొచ్చింది.

నిండిన బిందెను తీసి పక్కన పెట్టి మరో బిందె పంపు కింద పెడుతూ ''ఎప్పుడొస్తాడటమ్మా వదినమ్మా మీ ఆయనా?'' అడిగింది సుబ్బలక్ష్మి.

''రెండ్రోజుల్లో వచ్చేస్తానన్నారు'' ఆవిడ అవతారం చూస్తూ సమాధానం చెబుతూనే ఎందుకో యథాలాపంగా పై పోర్షనుకేసి చూసింది శారద. నాప్‌కేవాస్తే చేతిలో పేపరు పట్టుకుని వాళ్ళ బాల్కనీలో నిలబడి ఇటే చూస్తున్న మూర్తిగారు కనబడ్డారు. ఇంతలో సుబ్బలక్ష్మి మరోసారి కేక వేయడంతో ఆదరాబాదరగా తడి తువ్వాలు ఒంటిన చుట్టుకువచ్చిన వాళ్ళాయన్ని పరిచయం చేసింది.

''ఈయనే మీ సత్తిబాబన్నయ్య'' పరిచయం చేసింది

''నమస్తే!'' నవ్వుతూ అంది శారద.

**అంతకుముందు నెలలో ఆడబడుచు శ్రీమంతానికి ఊరెళ్ళినప్పుడు శారద భర్త చూసిన ఇల్లిది. మధ్యలో వచ్చి చూడ్డం పడలేదు. ఎలా ఉంటుందో ఏమో అనుకుంటూ దిగింది.నాలుగిళ్ళున్న బ్లాక్ అది.ఒకే కాంపౌండ్‌లో ఉంది.**

''ఊ! నమస్కారం కళ్ళజోడులోంచి పైనుంచి క్రిందదాకా చూస్తూ అన్నాడు సత్తిబాబు.

''ఇహ మాకు వాల్లే. నువ్వు పట్టుకోమ్మా'' అనేసి భర్త వెనక్కి నక్కి తిరిగి తిరిగి చూస్తూ తన వెనకాలే వస్తాంటే మెల్లవేపు దారి తీసింది సుబ్బలక్ష్మి.

ఆ పూట మిగతా మూడు పోర్షన్లవాళ్ళు వారి వారింట్లోకి భోజనానికి రమ్మన్నా వద్దంటూ ఏదో కొద్దిగా వండుకుని పచ్చళ్ళు పెరుగుతో భోజనం కానిచ్చేసింది శారద.

సాయంకాలానికి వారి పిల్లలందరూ కూడా పరిచయమయ్యారు. ఆశ్చర్యం! పిల్లలంతా కూడా శారదత్తా అనో, కిందింటి అత్తా అనో పిలవడం! బహుశా, అన్నయ్యా వదినా పిలుపుల్లానే ఇదీ ఓ టైపు పిలుపు.

* * *

విరు వీకల్లు ముసురుతున్న వేళ, ఫ్రెష్‌గా స్నానం చేసి వీక్లీ చేత్తో పట్టుకుని వరండాలో నిల్చుంది శారద.

ముగ్గురాడాళ్ళూ పట్టుచీరలు సింగారించుకుని చిన్న పిల్లల్ని ముస్తాబు చేసి హడావిడి పడుతూ అగుపించారు.

శారద బయటకు రావడం చూసిన శాంతమ్మ ''ఏం వదినా! నువ్వూ రాకూడదూ? పక్క బ్లాకులో వాళ్ళింట్లో పేరంటానికే!'' అంటూ పిలిచింది.

మిగిలిన ఇద్దరూ కూడా రమ్మన్నా పిలవని పేరంటానికి వెళ్ళడటం ఇష్టంలేక

''మీరు వెళ్ళిరండి. మరోసారి వస్తాను'' అంది శారద.

వాతావరణం ఎంతో ఆహ్లాదంగా ఉంది. పొద్దుటినుండి ఎంతో హడావిడిగా ఉన్న బ్లాకంతా ప్రశాంతంగా ఉందిప్పుడు. అప్పుడప్పుడు గేటు దగ్గర బాల్ ఆడుతున్న ఇద్దరు ముగ్గురు మగపిల్లల అరుపులు తప్పితే అంతా కామ్‌గా ఉంది.

సీరియస్‌గా సీరియల్ చదవడం ముగించిన శారదకు పక్క వరండాలోంచి నవ్వులు, మాటలు వినిపించాయి.

ఆడవాళ్ళంతా అటు వెళ్ళగానే ముగ్గురు మగాళ్ళు సుబ్బారావింట్లో జేరారన్నమాట అనుకుంది.

చీకటి పడగానే కుక్కర్ పెడ్తామని వంటింట్లోకి వెళుతుండగా టప్‌మని లైట్లు పోయాయి.

వరండాలోకి వచ్చి చూస్తే మిగతా అన్ని ఇళ్ళల్లో లైట్లున్నాయి. పిల్లలెవరో చెప్పేట్లున్నారు ముగ్గురు మగాళ్ళు ఒకరి వెనకాలొకరుగా వచ్చారు— 'అయ్యో! లైటు పోయిందా? అనంటూ.

''ఫ్యూజ్ గానీ పోయిందేమో!'' అంది శారద.

''అగ్గిపెట్టె క్యాండిల్ ఇస్తారూ?''

వెనకాతలే శారదను అనుకుంటూన్నట్టే వంట గదిదాకా వెళ్లాడు సుబ్బారావు. అగ్గిపెట్టె అందించింది.

''కుర్చీ ఇలా ఇవ్వండి'' సత్తిబాబు అందుకుంటున్నది కుర్చీనో తననో తెలీక గభాలున కుర్చీ వదిలేసింది శారద.

చీకట్లో స్విచ్ బోర్డు కోసం తడుముతున్నట్లుగా తనను తడుముతూ ''సారీ''— అన్న గొంతు మూర్తిది గా గుర్తించింది.

ఛ! అవకాశవాదులు— అనుకుంటున్నంతలో ఓ



## ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

కొత్తఫీచర్

# తీరని కోరిక

● నా భార్యకు ఒక తీరని కోరిక వుండిపోయింది. పెళ్ళయిన దగ్గరనుంచీ నేను ఆమెకు ఒక ఉత్తరం కూడా రాయలేదట. నా ఉత్తరం చదువుకోవడం ఆమెకు తీరని కోరిక.

— అంటారు బి.పి.విజయరావు (హైదరాబాద్)

● అలాగే —'ఆంధ్రభూమిలో రచయిత్రిగా పేరు తెచ్చుకోవాలని వుంది'

—అంటుంది సి.అభిజ్ఞిని (విజయవాడ)


● 'నాకు పూలజడవేసుకోవాలని వుంటుంది'

— అంటాడు ఎన్.రమాకాంత్ (వరంగల్)

—ఇవన్నీ తీరని కోరికలు. ఇటువంటి కోరికలు అందరికీ వుంటాయి. వాటిని ఆంధ్రభూమికి చెప్పుకోండి. అందంగా ప్రచురిస్తాం.

### ఈ కోరికలు కార్డు మీద మాత్రమే రాయాలి

మీ 'తీరని' కోరికలు ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక, 36 సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్–500 003కి వెంటనే పంపించండి..



**వాటా**

పోలీస్‌ని అడిగాడు గోపాలం.

'సొమ్ము పోగొట్టుకున్నవాళ్ళు వద్దంటున్నా కేసు రిజిస్టర్ చేయమని బలవంతం చేస్తున్నారెందుకు?'

'కేసు నమోదు కాకపోతే ఆ దొంగ వెధవలు మా వాటా ఇవ్వరు' —ఆవేశంలో నిజం చెప్పేశాడు.

—గద్దం వెంకటేశ్వర్లు
(ఒంగోలు)

బాబు తమింట్లో నుండి టార్చ్ లైటు పట్టుకొచ్చాడు.

"థాంక్స్ బాబూ!" మనస్ఫూర్తిగా అంది.

ఎలాగైతేనేం— బోర్డులో ఫ్యూజ్ సరిచూసి లైట్లు వెలిగేలా చేశారా ముగ్గురు మూర్తులు.

ఇంతలో బిలబిలలాడుతూ పిల్లలతో వచ్చారు ముగ్గురు ఆడవాళ్ళు.

"అరెరె! లైటు పోయిందటగా!" గేటు దగ్గరే న్యూస్ తెలిసిపోయినట్టుంది.

"అవునండీ! వీరే ఎంతో హెల్ప్ చేశారు సమయానికి" మగాళ్ళకేసి చూపుతూ అంది శారద.

"దాన్దేవుందీ! ఒకళ్ళకొకళ్ళు సాయం. అంతే!" ఎవరిళ్ళకు వాళ్ళెళ్ళిపోయారు.

మరుసటి రోజు శారద ఫ్రెండ్ వాసవి వచ్చింది.

"ఎలా ఉందోయ్ శారూ! కొత్తిల్లు, కొత్త వాతావరణం? ఇరుగూ పొరుగూ కలివిడిగా ఉంటారా? శ్రీవారూ, పిల్లలు లేకుండా ఎలా ఉన్నావే కొత్త ప్లేస్‌లో?" గలగలా మాట్లాడేస్తోంది.

"అబ్బబ్బ! అన్ని ప్రశ్నలేమిటే? ఉండు టీ త్రాగుతూ నెమ్మదిగా మాట్లాడుకుందాం"

ఆ బ్లాకులో వారి పేర్లు తన కర్థమయినంత వరకూ వారి వారి మనస్తత్వాలూ అన్నీ చెప్పసాగింది శారద.

రాత్రి సంఘటన కూడా చెప్పింది.

"చూశావా వసూ! ఆ ఆడవారంతా తమ మొగుళ్ళు గొప్ప పతివ్రతులనుకుని అన్నయ్యా, వదినమ్మా అని పిలుచుకుంటారా మరి ఈ మగాళ్ళా?' ఛ! మగబుద్ధి పోనిచ్చుకున్నారు కాదు"

"నువ్వూరికే ఆవేశపడకు! పోనీ ఓ పనిచెయ్యి. వెరైటీగా అక్కా, బావా అంటూ పిలు."

వాసవి మాటలకు నవ్వొచ్చింది

అలా పిలిస్తే ఆ ఆడవాళ్ళ ముఖంలో రంగులు, పోజులు గుర్తొచ్చి మరీ మరీ నవ్వింది.

"కానీ నేనే వరసలతోనూ పిలవను అంతే"— ఖచ్చితంగా చెప్పింది.

*